# ట్రంక్ లైన్‌కు నాణ్యత గండి?



**నత్తనడకన నెలల తరబడి సాగుతున్న పనులు.**
**ఇసుక వాడకం మర్చి.... డస్ట్ తోనే పనులన్నీ చేస్తున్న కాంట్రాక్టర్.**
**పనుల సమయంలో పత్తాలేని ఇంజనీరింగ్ అధికారులు సిబ్బంది.**
**పనుల సమయంలో రాళ్లతో ఆటంకం: కాంట్రాక్టర్**
**నాణ్యత విస్మరిస్తే చర్యలు తప్పవు: ఇంజనీరింగ్ అధికారులు**



..: దశ, పెద్ద అంబర్‌పేట :..

పెద్ద అంబర్పేట మున్సిపాలిటీ ప్రజలు చిరకాల వాంఛగా ఎదురుచూస్తున్న ట్రంక్ లైన్ పనులలో కాంట్రాక్టర్ తన చేతివాటం ప్రదర్శిస్తున్నారు. చేస్తున్న ట్రాంక్ లైన్ పనులలో నాణ్యత లేకుండా చేస్తున్నారన్న విమర్శలు స్థానికుల నుంచి వెలువెత్తుతున్నాయి. పనుల సమయంలో రాళ్లు ఎక్కువ కావడంతో పనులలో ఆలస్యం జరుగుతుందని కాంట్రాక్టర్ చెప్పుండగా, నాణ్యత లేకుండా పనులు చేస్తే చర్యలు తప్పు అని పెద్ద అంబర్పేట మున్సిపాలి ఇంజనీరింగ్ అధికారులు స్పష్టం చేస్తున్నారు. వివరాల్లోకి వెళితే రంగారెడ్డి జిల్లా పెద్ద అంబర్పేట మున్సిపాలిటీలో ఆ సుమారు 6 కోట్ల రూపాయలతో చేపట్టిన ట్రంక్ లైన్ పనులు గత రెండు నెలల క్రితం ప్రారంభమయ్యాయి. స్థానిక తాజా మాజీ ప్రజా ప్రతినిధులతో పాటు ప్రజలు ఎంతో ఆతృతగా ఎదురుచూస్తున్న ఈ ట్రంక్ లైన్ పనులతో మున్సిపాలిటీకి పట్టిన డ్రైనేజీ గ్రహణం తొలగి పోతుంది అన్న ఆశాభావంతో ఉన్నారు. దీన్ని ఆసరాగా తీసుకున్న కాంట్రాక్టర్ పనులు నత్త నడకన సాగిస్తూ చేస్తున్న పనుల్లో సైతం నాణ్యత విస్మరించారని స్థానికులు ఆరోపిస్తున్నారు.

మొత్తం పనులు డస్టుతోనే పత్తా లేని ఇసుక

మున్సిపాలిటీలో పెద్ద మొత్తంలో చేపట్టిన ట్రంక్ లైన్ పనులకు ప్రభుత్వం దాదాపు 6 కోట్ల రూపాయల నిధులను కేటాయించింది. కానీ కాంట్రాక్టర్ తన బుద్దిని చూపిస్తూ నాణ్యత లేకుండా చేపట్టారని స్థానికులు ఆరోపిస్తున్నారు. కాగా పనులు జరుగుతున్న క్రమంలో ఇంజనీరింగ్ అధికారులు సంబంధిత సిబ్బంది అక్కడ ఉండి చేయాల్సిన పనులను మాత్రం పర్యవేక్షించడంలో పూర్తిగా వెనుక పడ్డారని స్థానికులు అంటున్నారు. కాంట్రాక్టర్ నాణ్యత లేకుండా చేస్తున్న పనులను పరిశీలించాల్సిన సిబ్బంది అటువైపు కూడా కన్నెత్తి చూడడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఎక్కడ కూడా ట్రంక్ లైన్ పనులలో ఇసుక వాడకుండా డస్ట్ తోనే పనులు పూర్తి చేయిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. అదే కాకుండా రెండు నెలల క్రితం ప్రారంభమైన

### పనులలో రాళ్లతో ఆటంకం

తాము చేస్తున్న పనులలో రోడ్డు తవ్వుతున్న క్రమంలో పెద్ద ఎత్తున రాళ్లు వస్తుండడంతో పనులకు కొంత ఆటకం కలుగుతుంది . పనులను నాణ్యతగా చేపిస్తూ తొందరలో పనులు పూర్తి చేస్తాము.

..: కాంట్రాక్టర్

### పనులు నాణ్యత లేకపోతే చర్యలు

ట్రాంక్ లైన్ పనులు నాణ్యత లేకుండా కాంట్రాక్టర్ వ్యవహరిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, డస్ట్ మాత్రమే కాకుండా ఇసుక కూడా వాడాలని ఇప్పటికే సూచించామని ఇసుక లేకుండా పనులు చేసే చర్యలు తీసుకుంటాం. పనులు పరిశీలిస్తాము.

..: సుమంత్, ఇంజనీరింగ్ డీఈ



# దశ
నిజం.. నిర్భయంగా..

WWW.DASHANEWS.COM
సోమవారం 01 09 2025
సంపుటి 1 సంచిక 123
పేజీలు : 04
UDYAM / TS-09-0148996





మీ బొజ్జ గణపయ్యకు మీరు చేసే పూజలను అందరూ చూడాలని మీరు కోరుకుంటున్నారా..? అయితే దశ పత్రిక అందుకు సరైన ప్లాట్ ఫారంగా నిలుస్తుంది. మీరు చేస్తున్న గణపతి పూజలతో పాటు ప్రత్యేకంగా అలంకరించిన గణపతుల ఫోటోలను మీ ప్రాంతం వివరాలను మాకు వాట్సప్ చేయగలరు.

7337546647




# సీబీఐకి కాళేశ్వరం

## ప్రాజెక్టు అన్ని దశల్లో జరిగిన అవినీతిపై విచారణకు సీఎం రేవంత్ నిర్ణయం
## జస్టిస్ పీసీ ఘోష్ నివేదికపై 9గంటల పాటు అసెంబ్లీలో చర్చ.. అనంతరం ప్రకటన



"జస్టిస్ పీసీ ఘోష్ తన నివేదికలో క్రిమినల్ చర్యలకు అర్హమైన అనేక లోపాలు, అవకతవకలు గుర్తించారు. నిర్లక్ష్యం, ఆర్థిక అవకతవకలు వంటి అంశాలను కమిషన్ ప్రస్తావించింది. మూడు బ్యారేజీల నిర్మాణంలో ప్లానింగ్ లేదని తేల్చి చెప్పింది. మేడిగడ్డ బ్యారేజీ వైఫల్యానికి ప్లానింగ్, డిజైన్, క్వాలిటీ కంట్రోల్ లోపాలు కారణమని తేలింది. నాణ్యత నిర్వహణ సరిగ్గా లేకపోవడం వల్ల నిర్మాణంలో లోపాలు ఏర్పడ్డాయని ఎన్డీఎస్ఏ గుర్తించింది. ఈ అంశాలన్నింటిపై లోతుగా, మరింత సమగ్రంగా దర్యాప్తు చేయాల్సిన అవసరాన్ని కమిషన్ తన నివేదికలో స్పష్టం చేసింది. ప్రాజెక్ట్ డిజైన్, నిర్మాణం, ఫైనాన్సింగ్‌లో వాప్కోస్ వంటి కేంద్ర ప్రభుత్వరంగ సంస్థలు, పీఎఫ్‌సీ, ఆర్ఈసీ వంటి ఆర్థిక సంస్థలు పాలుపంచుకున్నందువల్ల ఈ కేసును సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్‌కు అప్పగించడం సముచితం. అందుకే ఈ కేసు దర్యాప్తును సీబీఐకి అప్పగించడానికి స్పీకర్ అనుమతితో సభ నిర్ణయం తీసుకుంది. సీబీఐ విచారణలో ఊరు, పేరు అంచనాలు మార్చి దోచుకున్న వాళ్లందరినీ శిక్షించడానికి అవసరమైన నిజాయతీతో కూడుకున్న విచారణ జరగాలని ఆశిస్తున్నాం

- అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

### చర్చ సందర్భంగా సభలో ఎవరేమన్నారంటే..

నిజాం కట్టిన పోచారం ప్రాజెక్టు వరదను తట్టుకొని కూడా నిలబడింది. టెక్నాలజీ కాలంలో భారత రాష్ట్ర సమితి కట్టిన ప్రాజెక్టు మాత్రం మూడేళ్లకే కూలింది. జస్టిస్ పీసీ ఘోష్‌కు ప్రముఖ న్యాయకోవిదుడిగా పేరుంది. ఆయనకు రాజకీయ దురుద్దేశాలు ఆపాదించడం సరికాదు. ఎన్డీఎస్ఏ అధికారుల మీద కూడా అపనిందలు వేస్తున్నారు.

..: ---డిప్యూటీ సీఎం -భట్టి విక్రమార్క:..

660 పేజీల నివేదికపై అరగంటలోనే అన్నీ మాట్లాడాలంటే ఎలా? ఇది సాధ్యమయ్యే పనేనా?'నాకు రెండుగంటల సమయం ఇవ్వాలి. మధ్యలో జోక్యం చేసుకోవద్దు. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ దర్యాప్తు నిష్పాక్షికంగా జరిగిందా? లేదా? తేలాలి. నిష్పాక్షికంగా జరగకపోతే ఆ కమిషన్ నివేదిక చిత్తుకాగితమని సుప్రీం కోర్టు చెప్పింది. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదిక కూడా కోర్టులో నిలబడదు. ఇది డొల్ల రిపోర్టు. హక్కులకు భంగం కలిగినప్పుడు ఎవరైనా కోర్టుకు వెళ్తారు. నివేదికను రద్దు చేయాలనే కోర్టుకు వెళ్లాం. అసెంబ్లీలో చర్చించవద్దని కోరలేదు.

..: ----మాజీ మంత్రి హరీశ్‌రావు :..

ఇది కాళేశ్వరం కమిషన్ నివేదిక కాదు.. కాంగ్రెస్, భారత రాష్ట్ర సమితి కలిసి ఇచ్చినట్లు ఉంది. నివేదికలో కేసీఆర్ అవినీతిపై ప్రస్తావన లేకపోవడం అనుమానాలు రేకెత్తిస్తోంది. ఈ కమిషన్ ఎందుకు ఏర్పాటు చేశారో సీఎం రేవంత్‌రెడ్డి సమాధానం చెప్పాలి. విచారణకు ఆదేశించిన తీరు చూస్తే మ్యాచ్ ఫిక్సింగ్‌లా అనిపిస్తోంది. అవినీతి చేసిన వారిపై ఏం చర్యలు తీసుకుంటారో చెప్పాలి. కాళేశ్వరంలో అవినీతి జరిగిందని మీరే చెప్పారు.. మరి చర్యలేవి?

..: బీజేపీ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్‌రెడ్డి :..

# మాతృమూర్తి అవమానంపై బీజేపీ ఆగ్రహం



**దశ, మన్సూరాబాద్ :** ఎల్బీనగర్ నియోజకవర్గం మన్సూరాబాద్ కామినేని చౌరస్తాలో మన్సూరాబాద్ డివిజన్ బీజేపీ ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దహనం కార్యక్రమం నిర్వహించారు. బీహార్ ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారి తల్లిని అవమానకరమైన పదజాలంతో దూషించిన ఘటనపై బీజేపీ నాయకులు తీవ్రంగా ఖండిస్తూ ఆగ్రహం వ్యక్తం చేశారు. రంగారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షులు వనిపల్లి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ "దేశ ప్రధానిని విమర్శించే ప్రయత్నంలో ఒక తల్లిని అవమానించడం కాంగ్రెస్ పార్టీ సంస్కృతి ఎంత దిగజారిందో చూపిస్తుంది మహిళలకు గౌరవం లేని కాంగ్రెస్ పార్టీకి దేశ మాతృమూర్తుల పట్ల ఎలాంటి గౌరవ భావం లేదని ఈ సంఘటన తెలుస్తోంది ప్రజల మద్దతు కోల్పోయిన కాంగ్రెస్ నీచ రాజకీయాలకు దిగజారింది" అని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో తుంగతుర్తి నియోజకవర్గ ఇన్చార్జ్ కడియం రామచంద్రయ్య, డివిజన్ అధ్యక్షులు మునగాల హరీష్ రెడ్డి, జిల్లా కార్యదర్శి అమరేష్ ముదిరాజ్, మన్సూరాబాద్ డివిజన్ ప్రధాన కార్యదర్శులు నవీన్ రావు, శ్యాం సుందర్ రెడ్డి, జిల్లా సోషల్ మీడియా ఇన్‌ఛార్జ్ అమూల్య రెడ్డి, సీనియర్ నాయకులు మొరిశెట్టి సంతోష్ కుమార్ , సామ మహేందర్ రెడ్డి, శ్రీధర్ గౌడ్, అన్నెపర్తి శశి, మహిళా మోర్చా అధ్యక్షురాలు మల్లు మంగ రెడ్డి, అనిత రెడ్డి, బీజేవైఎం నాయకులు సాయిరాం గౌడ్, దామోదర్ గౌడ్, శ్యాంసుందర్ రెడ్డి, ప్రవీణ్ గౌడ్, కోదండ రమణ రెడ్డి, సంపత్ గౌడ్ అనిల్ గుప్తా విష్ణుసంతోష్, సంపత్, జయ తేజ, గుండు యాదగిరి మరియు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రానికి అండగా బీజేపీ ఎంపీలు

## ఎంపీ ల్యాడ్స్ నిధుల నుంచి ఒక్కొక్కరు రూ. 10 లక్షల చొప్పన కేటాయింపు ..

**హైదరాబాద్:** తెలంగాణ బీజేపీ ఎంపీలు సొంత రాష్ట్రానికి అండగా నిలిచారు.రాష్ట్రంలోభారీవర్షాలు,వరదముంపుతోసతమతమవుతున్న ప్రజలకు తమ వంతు తోడ్పాటునందించారు. రాష్ట్రంలోని బీజేపీకి చెందిన ఆరుగురు ఎంపీలు, ఇద్దరు కేంద్రమంత్రులు తమ ఎంపీ ల్యాడ్స్ నిధుల నుంచి ఒక్కొక్కరు రూ. 10 లక్షల చొప్పున కేటాయించారు. ప్రజల కష్టసుఖాల్లో భరోసాగా బిజెపి ఎంపీలు నిలబడ్డారని తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు ఎన్ రాంచదర్ రావు అన్నారు. తెలంగాణలో వరద నష్టం రిలీఫ్ చర్యల్లో భాగంగా బిజెపి ఎంపీల ఉదార సాయం ఉపయోగపడుతుందని చెప్పారు. ఎంపీ ల్యాడ్స్ నిధుల నుంచి తక్షణ సహాయం అందించినందుకు రాంచందర్ రావు.. తెలంగాణ బీజేపీ ఎంపీలకు ధన్యవాదాలు తెలిపారు. ప్రజల కష్టాల్లో తోడుగా ఉండటం మా కర్తవ్యం అని ఆయన అన్నారు. విపత్కర పరిస్థితుల్లో ప్రజల సమస్యలపై నిర్లక్ష్యం చూపుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం చేతులెత్తేసిన సందర్భంలో, బిజెపి ఎంపీలు తక్షణమే ముందుకు వచ్చి సహాయక చర్యల కోసం నిధులను కేటాయించడం గమనార్హమని రాంచందర్ రావు చెప్పుకొచ్చారు. ప్రజలు కష్టాల్లో ఉన్నప్పుడల్లా BJP ముందుండి తోడ్పడుతుందని రాంచందర్ రావు పేర్కొన్నారు. 'ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో భారతీయ జనతా పార్టీ ప్రజా హితం కోసం పనిచేస్తుంది. ప్రజల పక్షాన నిలబడేది బిజెపి మాత్రమే అన్నది మరోసారి రుజువైంది. అని రాంచందర్ రావు అన్నారు. ప్రజల కష్టాల్లో తోడుగా ఉండటం, సహాయక చర్యల్లో పాల్గొనడం భారతీయ జనతా పార్టీ బాధ్యత అని రాంచందర్ రావు చెప్పారు. తెలంగాణ ప్రజల భవిష్యత్తు కోసం బీజేపీ ఎల్లప్పుడూ ముందుంటుందని ఆయన స్పష్టం చేశారు.

ఓటు చోరీకి వ్యతిరేకంగా
# దేశవ్యాప్త ఉద్యమం
### కేరళలోని అవార్డుల కార్యక్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి

**దశ ,హైదరాబాద్ :** ఎన్నికల్లో బీజేపీ ప్రభుత్వం చేసిన ఓటు చోరీకి వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా పెద్ద ఉద్యమం చేస్తున్నామని సీఎం రేవంత్‌రెడ్డి ఉద్ఘాటించారు. ప్రతి భారతీయుడు ఓటు హక్కును కాపాడుకోవాలని సూచించారు. బీజేపీ యువత హక్కులను కొల్లగొడుతోందని విమర్శించారు. ఆదివారం కేరళ రాష్ట్రంలోని అలెప్పిలో మెరిట్ విద్యార్థులకు అవార్డుల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీఎం ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ ఏడాది వందశాతం ఫలితాలను సాధించిన 150 పాఠశాలల్లో దాదాపు 3,500లకు పైగా ప్రతిభ కలిగిన విద్యార్థులకు అవార్డులు అందిస్తున్నారు. దేశంలో విద్యకు, కేరళ రాష్ట్రానికి బలమైన సంబంధం ఉంది. దేశంలో వందశాతం అక్షరాస్యత సాధించిన తొలి రాష్ట్రం కేరళ. విద్య అనేది మనకు లభించిన ఒక గొప్ప బహుమతి అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు.






# ప్రజలకు మెరుగైన వైద్యమే మా ధ్యేయం

### 24 గంటల ఎమర్జెన్సీ సర్వీస్ లను అందిస్తున్నాం
### లైఫ్ కేర్ హాస్పిటల్స్ మేనేజింగ్ పార్టనర్ డాక్టర్ కర్ర సురేష్ కుమార్

**దశ, రంగారెడ్డి:** ప్రజలకు నాణ్యమైన మెరుగైన సేవలను 24 గంటలు అందించడమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని బి.ఎన్.రెడ్డి నగర్ పరిధిలో ఉన్న లైఫ్ కేర్ హాస్పిటల్స్ మేనేజింగ్ పార్టనర్ డాక్టర్ కర్ర సురేష్ కుమార్ స్పష్టం చేశారు. ఆదివారం ఆస్పత్రిలో ఏర్పాటుచేసిన సమావేశంలో అయన మాట్లాడారు. తుర్కయంజాల నుంచి బి.ఎన్.రెడ్డికి వస్తున్న క్రమంలో సాగర్ కాంప్లెక్స్ ఎక్స్ రోడ్ దాటగానే ఈ ఆస్పత్రి ఉంటుందని స్పష్టం చేశారు. ఎమర్జెన్సీ సర్వీస్లను కూడా ఎప్పటికప్పుడు అందిస్తున్నామని తెలిపారు. ఈ ఆస్పత్రిలో ప్రముఖంగా జనరల్ మెడిసిన్ , క్రిటికల్ కేర్ మెడిసిన్, ట్రామా , పాలీ ట్రామా, జనరల్, ల్యాప్రోస్కోపీ సర్జరీ, గైనకాలజీ, కార్డియాలజీ, ఆర్థోపెడిక్స్, న్యూరాలజీ, యూరాలజీ, నెఫ్రాలజీ, డయాలసిస్, పీడియాట్రిక్స్, రేడియాలజీ, డెర్మటాలజీ వంటి వైద్య సేవలు అందిస్తున్నామన్నారు. అదేవిధంగా సిటీ స్కాన్, ఎక్రేస్, అల్ట్రాసౌండ్, ల్యాబ్ సర్వీస్ కూడా ఉన్నాయన్నారు. పూర్తిస్థాయి ఎక్విప్మెంట్లతో ప్రజలకు మెరుగైన వైద్యం అందిస్తున్నామని తెలిపారు. దేవరకొండ, మల్లేపల్లి, యాచారం, ఇబ్రహీంపట్నం తోపాటు వనస్థలిపురం తో పాటు చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలకు అనువుగా ఈ ఆస్పత్రి ఉంటుందని అన్నారు. అదే విధంగా నిపుణులైన వైద్యులు ఇతర స్టాఫ్, అంబులెన్స్ అందుబాటులో ఉంటాయని తెలిపారు. అదే విధంగా నిరుపేదలకు అతి తక్కువ ఖర్చుతో మెరుగైన వైద్యం కూడా అందజేస్తున్నామని తెలిపారు. ఇతర సమాచారాన్ని 7207597001 లలో సంప్రదించవచ్చని తెలిపారు.

దశ
నిజం.. నిర్భయంగా..

02
సోమవారం
01-9-2025
WWW.
DASHANEWS
.COM

## చరిత్రలో ఈ రోజు



1896: ఎ.సి. భక్తివేదాంత స్వామి ప్రభుపాద జననం (మ.1977). (చిత్రంలో)
1901: మొట్టమొదటి ప్రైవేటు తెలుగు గ్రంథాలయం శ్రీ కృష్ణ దేవరాయాంధ్ర భాషా నిలయం హైదరాబాదులో స్థాపించబడింది.
1945: నేత్రవైద్య నిపుణుడు, పద్మశ్రీ పురస్కార గ్రహీత గుళ్ళపల్లి నాగేశ్వరరావు జననం.
1947: భారతదేశ లోక్‌సభ సభాపతి పి.ఎ.సంగ్మా జననం (మ. 2016).
1973: భారతీయ టెలివిజన్ నటుడు రామ్ కపూర్ జననం.
1992: సాహితీవేత్త ఎస్.వి.జోగారావు మరణం (జ.1928).
2007: మన్యసీమ పక్షపత్రిక మొదటి ప్రతి ప్రచురించబడింది.

# 42 శాతం బీసీ రిజర్వేషన్లకు అసెంబ్లీ ఆమోదం

**కాళేశ్వరం కమిషన్ రిపోర్టులో కీలక అంశాలు వెలుగులోకి..**

**కేసీఆర్ ది కల్వకుంట్ల కుటుంబం కాదు కలవకుండా చూసే కుటుంబం: సీఎం రేవంత్ రెడ్డి**

**దశ, హైదరాబాద్:** కాళేశ్వరం కమిషన్ రిపోర్టులో కీలక అంశాలు వెలుగులోకి వచ్చాయని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఆదివారం అసెంబ్లీలో జరుగుతున్న కాళేశ్వరం నివేదిక చర్చలో భాగంగా ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ.. కేసీఆర్ ది కల్వకుంట్ల కుటుంబం కాదు కలవకుండా చూసే కుటుంబం అని ఆరోపించారు. సరైన ప్రణాళిక లేకుండా మేడిగడ్డ నిర్మాణం చేపట్టారని తెలిపారు. 3 ప్రాజెక్టుల ప్రణాళిక, నిర్మాణంలో పూర్తి లోపాలు ఉన్నాయని పేర్కొన్నారు. కాళేశ్వరంలో తప్పిదాలున్నాయని నిపుణుల కమిటీ సూచలను కూడా గత ప్రభుత్వం పట్టించుకోలేదని మండిపడ్డారు. భూగర్భ పరిస్థితులు దృష్టిలో పెట్టుకోలేదని నివేదికలో ఉందని స్పష్టం చేశారు.

### కాళేశ్వరం కాంట్రాక్టర్ల లబ్ధికే..

కాళేశ్వరం డిజైన్, నిర్మాణ నాణ్యతలో లోపాలున్నాయని రిపోర్టులో వెలువడిందని సీఎం రేవంత్ తెలిపారు. అన్నారం బ్యారేజ్‌లో మట్టి అంచనాలు తప్పుగా ఉన్నాయని పేర్కొన్నారు. పనుల పర్యవేక్షణలో కూడా లోపాలున్నాయని విమర్శించారు. ప్రాజెక్టు CWC అనుమతుల్లోనూ లోపాలున్నట్లు పీసీ ఘోష్ నివేదిక చెబుతున్నట్లు చెప్పుకొచ్చారు. కాంట్రాక్టర్ల లబ్ధికే అంచనాల పెంపు నిబంధనలు సడలించారని విమర్శించారు. ఏజెన్సీలకు లబ్ధి చేకూర్చాలన్న దురుద్దేశంతో అంచనాలు సవరించారని ఆరోపించారు. అంచనాలు సవరించి ఖజానాకు నష్టం చేకూర్చారని నివేదికలో పేర్కొందని స్పష్టం చేశారు. అన్నారం, సుందిళ్ల, మేడిగడ్డ నిర్వహణ సరిగా లేదని కమిషన్‌లో ఉందన్నారు. క్వాలిటీ కంట్రోల్ సరిగా లేదు, ఆనకట్టల డిజైన్లు, డ్రాయింగ్స్‌లో లోపాలు ఉన్నాయని ధ్వజమెత్తారు.

### కేసీఆర్ అసెంబ్లీకి వస్తే బాగుండేది..

కాళేశ్వరం చర్చకు మాజీ సీఎం కేసీఆర్ అసెంబ్లీకి వస్తే బాగుండేదని.. సీఎం రేవంత్ అభిప్రాయపడ్డారు.

అలాగే.. బీసీలకు అవమానంచేలా తప్పుడు సమాచారం వ్యాప్తి చేయొద్దని బీఆర్ఎస్ నేతలకు సీఎం హితవు పలికారు. బీసీ కమిషన్ మొత్తం వివరాలు సేకరించి ప్రభుత్వానికి ఇచ్చిందని వివరించారు. బీసీల్లో అపోహలు సృష్టించేలా ఎమ్మెల్యే గంగుల కమలాకర్ మాట్లాడుతున్నారని ఆరోపించారు. బీసీ బిల్లుపై గంగులకు పూర్తి అవగాహన ఉందని భావిస్తున్నట్లు పేర్కొన్నారు. బీఆర్ఎస్ పార్టీ నేతల ఆదేశాలకు అనుగుణంగా గంగుల బీసీ బిల్లును తప్పుదోవ పట్టిస్తున్నారని ఆరోపించారు.

### బీసీ రిజర్వేషన్ ఇవ్వాలని ముందుకెళ్తున్నాం..

హైకోర్టు ఆదేశాలిచ్చిన తక్షణమే చిత్తశుద్ధితో రిజర్వేషన్ల హామీ నిలబెట్టుకున్నామని రేవంత్ ధీమా వ్యక్తం చేశారు. ఆరు నూరైనా 42శాతం రిజర్వేషన్ ఇవ్వాలని ముందుకెళ్తున్నామని స్పష్టం చేశారు. బీసీ రిజర్వేషన్లకు డెడికేటెడ్ కమిషన్‌ను వేశామని చెప్పారు. బీసీ బిల్లులు రాష్ట్రపతి దగ్గర పెండింగ్‌లో ఉన్నాయని పేర్కొన్నారు. బీసీ బిల్లుపై ఎమ్మెల్యే గంగుల అభినందిస్తారని తనకు తెలుసు.. కానీ ఆయన వెనకున్నవారు ఒత్తిడి తెస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో బి ఆర్ ఎస్ తెచ్చిన రెండు చట్టాలు గుదిబండగా మారాయని విమర్శించారు. అడ్డంకులు తొలగించి ఆర్డినెన్స్ తీసుకొచ్చి గవర్నర్‌కు పంపామని స్పష్టం చేశారు. ప్రస్తుత గవర్నర్, గత సీఎం మధ్య సాన్నిహిత్యంతో బిల్లులు ఆగాయని ఆరోపించారు. తెర వెనుక లాబీయింగ్ చేసి బిల్లును రాష్ట్రపతికి పంపేలా చేశామన్నారు. కేంద్రంపై ఒత్తిడి తేవాలని ఢిల్లీలోని జంతర్ మంతర్ దగ్గర ధర్నా చేశామని గుర్తు చేశారు. బీఆర్ఎస్ ఎంపీలు మాత్రం స్పందించలేదని తెలిపారు. ఐదు సార్లు ప్రధాని అపాయింట్‌మెంట్ కోరామని వివరించారు. గతంలో రాష్ట్రపతి అపాయింట్‌మెంట్ కోరిన ఇవ్వలేదని గుర్తు చేశారు.



## సీలింగ్ భూ బాధితులకు అండగా ఉంటా

**మాజీ ఎంపీ, బీజేపీ నాయకులు బూర నర్సయ్య గౌడ్**


**దశ, అబ్దుల్లాపూర్‌మెట్**

మజీద్‌పూర్ సీలింగ్ భూ బాధితులకు అండగా ఉంటానని భువనగిరి మాజీ ఎంపీ, బీజేపీ రాష్ట్ర నేత బూర నర్సయ్య గౌడ్ అన్నారు. మజీద్‌పూర్ సీలింగ్ భూ బాధితుల ఆహ్వానం మేరకు ఆదివారం గ్రామానికి విచ్చేశారు. 1993లో గత ప్రభుత్వం 243.31 ఎకరాల భూమిలో 143 సీలింగ్ సర్టిఫికెట్లు ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మేడిపల్లి నరసింహ గౌడ్, వడ్డేపల్లి పాపయ్య, విష్ణు, నిఖిలేష్ గుప్తా, గడ్డం వెంకటేష్, కసరగొని వెంకటేష్, సీలింగ్ భూ బాధితులు, విశ్వకర్మ యోజన లబ్ధిదారులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.




## సంచార జాతులకు బిజెపి అండ: ఎంపీ డా. లక్ష్మణ్

దశ, ఓయూ:సంచార అర్ధ సంచార విముక్త జాతుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఓయూ డిస్టెన్స్ ఎడ్యుకేషన్ ఆడిటోరియంలో విముక్త జాతుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎం.పీ డా. లక్ష్మణ్ పాల్గొన్నారు. సంచార కళా రూపాలు హ జీవన తత్వాలు అనే పుస్తకావిష్కరన చేశారు. ఈ కార్యక్రమంలో అతిధి డాక్టర్ ననుమాస స్వామి, ప్రత్యేక అతిథులు డా. దాసరి శ్రీనివాసులు (ఐఏఎస్, రిటైర్డ్), డా. సువర్ణ రావల్, (ఛైర్మన్ బట్కె విముక్త వికాస్ పరిషద్), ఎక్కా చంద్రశేఖర్ దక్షిణమధ్య సేవాప్రముఖ్, (తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక), సంక్షేమ సంఘం మహేష్, సింగజోగి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.




## ఘనంగా యూనివర్శిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ గ్రాడ్యుయేషన్ డే 2025

**దశ, ఓయూ:** 2025 ఉస్మానియా విశ్వవిద్యాలయం, యూనివర్శిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ (యుసిఇ) గ్రాడ్యుయేషన్ డే ను ఘనంగా జరుపుకుంది. సివిల్ ఇంజినీరింగ్ విభాగం నుంచి విశ్వ విద్యాలయ ఉప కులపతి గా బాధ్యతలు చేపట్టిన సీనియర్ ప్రొఫెసర్ కుమార్ మొలుగరం ను ఈ సందర్భంగా ఇంజనీరింగ్ కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు గజమాలతో ఘనంగా సత్కరించారు. గ్రాడ్యుయేషన్ డె 2025 లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు 25 బంగారు పతకాలు, 15 నగదు అవార్డులు, 25 ర్యాంక్ సర్టిఫికెట్లు అందజేశారు. కళాశాల విశిష్ట పూర్వ విద్యార్థుల అవార్డు 2025 ను సిఇఒ & ఎండి, మోస్చిప్ టెక్నాలజీస్ లిమిటెడ్... శ్రీ శ్రీనివాసరావు కాకుమాను కు అందజేశారు. ప్రొఫెసర్ కుమార్ మాట్లాడుతూ... నిరంతర అధ్యయనం, పరిశోధన, విలువలతో కూడిన జీవనం, సమగ్రత, ఐక్యత, ముందు చూపు తో పనిచేయాలని సూచించారు. ఓయూ ఇంజనీరింగ్ కళాశాల అనుబంధ ఆచార్యుడిగా టి. కె కృష్ణ ను నియమిస్తున్నట్లు ప్రకటించారు. ఓయూ పూర్వ విద్యార్థి యుఎస్ఎలోని కృష్ణ ఇంజనీరింగ్ కన్సల్టెంట్స్ వ్యవస్థాపకుడు టి. కె కృష్ణ మాట్లాడుతూ... గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన విద్యార్థులు, ర్యాంక్ హోల్డర్లు, బంగారు పతక విజేతలందరినీ అభినందించారు. మోస్చిప్ టెక్నాలజీస్ లిమిటెడ్ సిఇఒ & ఎండి, విశిష్ట పూర్వ విద్యార్థి శ్రీనివాస రావు కాకుమాను అవుట్గోయింగ్ విద్యార్థులు, ర్యాంక్ హోల్డర్లు మరియు బంగారు పతక విజేతలందరినీ అభినందించారు. వైస్ ఛాన్స లర్ ప్రొఫెసర్ కుమార్, కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ పి. చంద్ర శేఖర్, అతని బృందం కళాశాల అభివృద్ధి కోసం కష్టపడుతున్నారని అభినందించారు. ఓయూ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ పి. చంద్ర శేఖర్ అతిధులను స్వాగతించారు.

# రేవంత్ పెన్షన్లు పెంచు... లేకుంటే రాజీనామా చెయ్

## సూర్యాపేటలో వీహెచ్పీఎస్ సభలో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ

దశ సూర్యాపేట ప్రతినిధి : రాష్ట్రంలో పెన్షన్లు పెంచుతామని చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 20నెలలు గడిచినా పెన్షన్లు పెంచడం లేదని వికలాంగులకు, వృద్ధులు, వితంతువులకు ఇచ్చిన మాట ప్రకారం పెన్షన్లు పెంచితే పెంచాలి లేకుంటే రాజీనామా చేసి ఇంటికి పోవాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అద్యక్షులు మందకృష్ణ మాదిగ అన్నారు. చేయూత పెన్షన్లను పెంచుకునేందుకు సెప్టెంబర్లో హైద్రాబాద్లో జరగనున్న మహా గర్జన సభ విజయవంతానికై స్తానిక జీవివి ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన వీహెచ్పీఎస్ సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. అసెంబ్లీలో ఎన్నో



సమస్యలు ప్రస్తావనకు వస్తుండగా పెన్షన్ల పెంపు ఎందుకు చర్చకు రావడం లేదన్నారు. గుడిసెలో పుట్టిన నాకు పేదల బతుకులు తెలుసు కాబట్టే పెన్షన్ పెంపు కోసం పోరాడుతున్నానన్నారు. కాంగ్రెస్ ప్రబుత్వం ఇప్పటికైనా వికలాంగులు, వృద్ధులు, వితంతువుల పెన్షన్లు పెంచాలని లేకుంటే ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి రాజీనామ చేసి ఇంటికి పోవాలన్నారు. వాళ్ళు ఇచ్చినప్పుడు వాళ్ళిచ్చినంత కాదని మనం అనుకున్నంత పెన్షన్ను తీసుకునే వరకు పోరాడుదామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం. అంతకు ముందు బీఆర్ఎస్ మాజీ కౌన్సిలర్ వల్దాస్ సౌమ్యజాని మందకృష్ణను సన్మానించి ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ అనుబంద సంఘాల జిల్లా ఇంచార్జి బచ్చలకూరి వెంకటేశ్వర్లు, ఆంధ్రపదేశ్ రాష్ట్ర అధ్యక్షులు రుద్రపోగు సురేష్‌మాదిగ, వీహెచ్పీఎస్ జాతీయ కోర్ కమిటీ వైస్ చైర్మన్ అందె రాంబాబు, వీహెచ్పీఎస్ జిల్లా అధ్యక్షులు చింత సతీష్, ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు యాతాకుల రాజయ్య, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు చింత వినయ్, రాష్ట్ర సీనియర్ నాయకులు చింతలపాటి చినశ్రీరాములు, ఎర్ర వీరస్వామి, వల్దాస్ జాని, ఎం.డి. జహీర్ బాబా, పేర్ల సోమయ్య, గిద్దె రాజేష్, నగేష్ ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.




## సురక్ష సేవలు అభినందనీయం: ఇన్‌స్పెక్టర్ అశోక్‌రెడ్డి

**దశ, అబ్దుల్లాపూర్‌మెట్:** సురక్ష సేవా సంఘం సేవలు అభినందనీయమని అబ్దుల్లాపూర్‌మెట్ ఇన్‌స్పెక్టర్ వి. అశోక్‌రెడ్డి అన్నారు. అబ్దుల్లాపూర్‌మెట్ డబుల్ బెడ్రూం డిగ్నిటీ కాలనీలో ఏర్పాటు సీసీ కెమెరాల ప్రారంభోత్సవ కార్యక్రమానికి అబ్దుల్లాపూర్‌మెట్ ఇన్‌స్పెక్టర్ వి. అశోక్‌రెడ్డి హాజరై ప్రారంభించారు. అనంతరం వి. అశోక్‌రెడ్డి మాట్లాడుతూ.. ఒక సీసీ కెమెరా 100 మందితో సమానమన్నారు. అలాగే నేర నియంత్రణ, సైబర్ క్రైమ్, మాదక ద్రవ్యాల వినియోగంపైన అవగాహన కల్పించారు. సీసీ కెమెరాలను ఏర్పాటు చేసిన సురక్ష సేవా సంఘం సేవలను అభినందించారు. కాలనీ వాసులు మాట్లాడుతూ... కాలనీ ప్రారంభమైనప్పటి నుంచి అనేక విధాలుగా తోడ్పటునిచ్చిన సురక్షసేవా సంఘం అధ్యక్షులు గోపిశంకర్ యాదవ్ మా పాలిట దేవుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ మాధవరావు, జీహెచ్ఎంసీ వర్క్ ఇన్‌స్పెక్టర్ సాధిక్, సురక్ష సేవా సంఘం క్రియాశీల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీ ఔటర్ రింగ్ రోడ్ పరిధిలోని అంబుజా గ్రూప్, మైత్రి గ్రూప్ విల్లాస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఆదివారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. గసంస్థ ల చైర్మన్ వంగేటి ప్రవీణ్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సంస్థ ఉద్యోగులు సిబ్బంది పాల్గొన్నారు

**( దశ, పెద్ద అంబర్పేట)**



## లైఫ్ కేర్ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో అన్నదానం..

దశ, వనస్థలిపురం: గణనాథుని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని లైఫ్ కేర్ ఆస్పత్రి మేనేజింగ్ పార్టీనర్ డాక్టర్ కర్ర సురేష్ కుమార్ కోరారు. ఆదివారం ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ప్రజలందరికీ నిరంతరం ఎమర్జెన్సీ సర్వీసులతో పాటు ఇతర సర్వీస్ లు అందజేసేందుకు లైఫ్ కేర్ ఆస్పత్రి సిద్ధంగా ఉందని, అవసరమైన వారందరూ తమ ఆసుపత్రి వైద్య సేవలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం గణనాథునికి కుటుంబ సభ్యులతో ప్రత్యేక పూజలు నిర్వహించి వినాయకుడిని నిమజ్జనానికి తరలించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి వైద్యులు సిబ్బంది పాల్గొన్నారు.



దశ
నిజం.. నిర్భయంగా..


# మోతె మండల నూతన ప్రెస్ క్లబ్ ఎంపిక



**దశ, మోతె:** మోతె మండల నూతన ప్రెస్ క్లబ్ ను ఆదివారం ఏకగ్రీవంగా ఎంపిక చేసినట్లు ప్రెస్ క్లబ్ సభ్యులు తెలిపారు. ఈ కమిటీలో అధ్యక్షులుగా మాలోతు కోటి నాయక్, ఉపాధ్యక్షులు గా కోల రవీందర్, ప్రధాన కార్యదర్శిగా విప్లవ రాజు, సహాయ కార్యదర్శిగా ఇండ్ల పర్శరాములు, కోశాధికారిగా పల్లెల లక్ష్మణ్, కమిటీ సభ్యులుగా పల్లెల రాము, చాంద్ పాషా, శ్రీకాంత్లను ఎంపిక చేసుకున్నట్లు తెలిపారు. అనంతరం అధ్యక్షుడు కోటి నాయక్ మాట్లాడుతూ మండల విలేకరుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. కాగా నూతనంగా ఎంపికైన కమిటీ సభ్యులను పలువురు అభినందించారు.






పెద్ద అంబర్ పేట మున్సిపాలిటీ శ్రీరామ్ నగర్ కాలనీలో నిర్వహించిన గణపతి పూజలో స్థానిక కాంగ్రెస్ నాయకులు కంచర్ల సత్యనారాయణ రెడ్డి, కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు కాలనీవాసులు. -( దశ పెద్ద అంబర్పేట్).



మోతే మండలం రాఘవపురం ఎక్స్ రోడ్ దగ్గర వినాయకుని పూజలు చేసి అన్నదాన కార్యక్రమాన్ని కారింగుల లింగయ్య వీరమ్మలు నిర్వహించారు. కారింగుల వెంకన్న సునీత, మాజీ ఎంపీటీసీ మద్ది మధుసూదన్ రెడ్డి, కారింగుల కమలాకర్, మండవ రాము, పజ్జూరి నాగరాజు, కారంగుల భానుచందర్, కారింగుల రవి, బత్తిని క్రాంతి, మహిళలు భక్తులు తదితరులు పాల్గొన్నారు. -(దశ, మోతె )



మన్సూరాబాద్ లో ఏర్పాటు చేసిన వినాయకుడిని నిమజ్జనం తరలిస్తున్న ఓ కుటుంబ సభ్యులు. -(దశ, మన్సూరాబాద్)



## గణేష్ మండపం వద్ద ముస్లింల అన్నదానం

**దశ సూర్యాపేట ప్రతినిధి :** సూర్యాపేట పట్టణంలో 16వ వార్డు తిరుమల నగర్ రోడ్ నెంబర్ 31 లో కాలనీవాసులు ఏర్పాటు చేసిన వినాయకుని విగ్రహం వద్ద ఆదివారం సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్ గన్ మెన్ ఎస్ కె నాగుల్ మీరా ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు నరేంద్ర చారి నరసింహ చారి భుక్య నరేష్, సురేష్, కోట జోగి రెడ్డి పద్మ, మౌనిక, శ్యామల, కోటమ్మ, సాయి, వెంకట్ రెడ్డి, కృష్ణారెడ్డి, లక్ష్మి, నాగమ్మ, భారతి,

## భక్తిశ్రద్ధలతో గణేశ్ నవరాత్రోత్సవాలు

**దశ, ఎల్బీనగర్:** ఎల్బీనగర్ నియోజకవర్గంలో గణేశ్ నవరాత్రోత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి సతీమణి కమలారెడ్డి ఎల్బీనగర్ నియోజకవర్గంలోని వివిధ డివిజన్లలో పర్యటించి, గణనాథులకు పూజలు నిర్వహించి, అన్నదాన కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఆర్కే పురం డివిజన్ కార్పొరేటర్ రాధా ధీరజ్ రెడ్డి, ఎల్బీ నగర్ సీఐ వినోద్, డీఐ నాగార్జున రెడ్డి, ఎస్సైలు మల్లయ్య, ప్రసాద్, బీజేపీ నాయకులు చిన్నం నరేశ్, ఆజాద్ యూత్ సభ్యులు శ్రీకాంత్, మల్లికార్జున్, ప్రవీణ్, వినోద్, ప్రశాంత్, తీగల సురేష్, రిషి, రాఘవేం, సాయి భగవాన్, బిట్టు, ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.





ఎల్బీనగర్లోని సిరినగర్ కాలనీలో ఆజాద్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం అన్నదానం కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహించారు. ఆర్కే పురం డివిజన్ కార్పొరేటర్ రాధా ధీరజ్ రెడ్డి, ఎల్బీ నగర్ సీఐ వినోద్, డీఐ నాగార్జున రెడ్డి, ఎస్ఐలు మల్లయ్య, ప్రసాద్, ఇతర పోలీస్ సిబ్బంది,బీజేపీ నాయకులు చిన్నం నరేశ్ తదితరులు హాజరయ్యారు. -(దశ, ఎల్బీ నగర్ )



పెద్ద అంబర్పేట మున్సిపాలిటీలోని శిల్పి కాలనీలో గణపతి మండపం వద్ద ఆదివారం చిన్నారులకు డ్రాయింగ్ పోటీలు నిర్వహించారు. ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో చిన్నారులు ఉత్సాహంగా పాల్గొని సంబరాలు నిర్వహించారు. -( దశ పెద్ద అంబర్పేట)



మిర్యాలగూడ పట్టణ కేంద్రంలో గల బంగారు గడ్డలో ఏర్పాటు చేసిన గణపతి విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు చేస్తున్న అని రెడ్డి సైదిరెడ్డి దంపతులు -(దశ, మిర్యాలగూడ)



మన్సూరాబాద్ డివిజన్ వివేకానంద నగర్ కాలనీ ఫేస్ టు లో అభివృద్ధికి సహకారాన్ని అందించిన బిజెపి డివిజన్ సీనియర్ నాయకులు మొరిశెట్టి సంతోష్ కుమార్ ను ఆదివారం కాలనీ అసోసియేషన్ సభ్యులు సన్మానించారు ఈ కార్యక్రమంలో అధ్యక్షులు వెంకట శ్రీరామ్ రెడ్డి రాష్ట్ర బిజెపి కిషన్ మోర్చా కార్యవర్గ సభ్యులు దండ శ్రీనివాసరెడ్డి ట్రెజరర్ మేకల భాస్కర్ రెడ్డి విజయభాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు -(దశ, మన్సూరాబాద్)



పెద్ద అంబర్పేట లో గల మరో జన్మ రిహాబిటేషన్ సెంటర్లో ఏర్పాటు చేసిన వినాయకుడి విగ్రహాన్ని నిమజ్జనానికి తరలిస్తున్న రిహాబిటేషన్స్ సెంటర్ నిర్వాహకులు, సిబ్బంది -(దశ, పెద్ద అంబర్ పేట )



గణపతి పూజలో భాగంగా ఆదివారం పలు గణపతుల విగ్రహాల వద్ద హయత్ నగర్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. -( దశ, హయత్ నగర్)



పసుమాముల ఫ్రెండ్స్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథులుగా అడిషనల్ డీసీపీ కోటేశ్వర్ రావు , హయత్ నగర్ సిఐ నాగరాజు గౌడ్ , హయత్ నగర్ డిఐ సంతోష్ , నాయకులు కంచర్ల సత్యనారాయణ రెడ్డి, హయత్ నగర్ ఎస్ఐలు మరియు పోలీస్ సిబ్బంది సిబ్బంది పాల్గొన్నారు. -(దశ, పెద్ద అంబర్పేట్ )




## హిందూ మిత్ర యూత్ అసోసియేషన్ అధ్యక్షుడిగా పసుల రఘుపతి

**దశ, పెద్ద అంబర్పేట్:** పెద్ద అంబర్పేటలోని హిందూమిత్ర యూత్ అసోసియేషన్ 9వ అధ్యక్షుడిగా పసుల రఘుపతి, ఉపాధ్యక్షులు ఆకుల సురేష్ కుమార్ లు ఎన్నికయ్యారు. ఈ మేరకు ఆదివారం స్థానిక యూత్ సభ్యులు వారిని అభినందించారు. జనరల్ సెక్రటరీగా పెల్లి మడుగు రాజశేఖర్ గౌడ్, జాయింట్ సెక్రటరీగా బొడ్డుపల్లి సాయికుమార్, ట్రెజరీగా ఛత్రి రామకృష్ణా రెడ్డిఎన్నిక కాగా సభ్యులను కూడా ఎన్నుకున్నట్లు కమిటీ స్పష్టం చేసింది. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన సభ్యులకు పలువురు శుభాకాంక్షలు తెలిపారు.